ప్రజాశక్తి

బుధవారం 12 ఏప్రిల్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

హౌసింగ్ బోర్డులో జరుగుతున్న పనులు

నీట్‌గా.. 'నీటిమీటర్లు'

- వినియోగం ఆధారంగా చార్జీల వడ్డన
- (24/7) బిగింపుకు చకచకా పనులు
- రోడ్లను అడ్డంగా తవ్వేస్తూ పైప్‌లైన్ల బిగింపు
- రెండో కంటికి కూడా తెలియనీయకుండా జాగ్రత్తలు
- గతంలో వ్యతిరేకించిన మధురానగర్ వాసులు
- హౌసింగ్ బోర్డుకు రూటు మార్చిన అధికారులు
- ఎమ్మెల్యే విష్ణు లేదంటారు..కార్పొరేషన్‌లో బిగిస్తారు

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్రంలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాలన్న వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై రైతులు ఇప్పటికే మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు విజయవాడలో ఇంటి కుళాయిలకు మీటర్లు బిగించడం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో భాగంగా పెడుతున్న ఈ మీటర్లపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కష్ణా నది తీరాన ఉన్న విజయవాడలో నీటి మీటర్లు పెట్టడం సిగ్గుచేటని జనం విమర్శిస్తున్నారు. అమృత్ పథకం పేరుతో విషతుల్యమైన షరతుల పెట్టడాన్ని తప్పుబడుతున్నారు. నీటి మీటర్ల బిగింపుపై స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మంచినీరు ప్రజల హక్కు,



సరఫరా ప్రభుత్వ బాధ్యత అని రాజకీయపా ర్టీలు చెబుతున్నాయి.సహజ వనరులపై ప్రభుత్వ పెత్తనం,ఆదాయ వనరుగా పరిగణించటం తగదని నేతలు చెబుతున్నారు. నీటిమీటర్ల ఏర్పాటు నిలిపివేస్తూ మేయర్ ఆదేశాలు ఇవ్వాలని కమ్యూనిస్టులు డిమాండ్ చేస్తున్నారు. నీటి మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని సిపిఎం నాయకులు హెచ్చరిస్తున్నారు.

నీటి మీటర్ల (24/7) వ్యవస్థను ఎక్కడా అమలు చేయడం లేదని ఒక వైపు చేప్తూనే మరొక వైపున నిర్దేశించిన (మిగతా 6లో)

ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

... వార్తలు లోపలి పేజీల్లో



విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద పూలేకు నివాళులర్పిస్తున్న రాష్ట్ర మంత్రి వేణుగోపాలకృష్ణ

వార్త 5లో

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కొల్లు రవీంద్ర, నాయకులు

చంద్రబాబు సభను జయప్రదం చేయాలి

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

15 నుంచి సముద్ర వేటకు విరామం

- మత్స్యకారులకు రూ.10 వేలు భృతి
- 17 ఒక్కరోజు మాత్రమే ఎన్యూమరేషన్ ప్రక్రియ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: సముద్రంలో వేటపై ప్రభుత్వం విరామం ప్రకటించింది. ఎప్పటిలాగే ఈ నెల 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజులు వేటపై నిషేదాజ్ఞలు కొనసాగుతాయి. ఈ కారణంగా జీవనోపాధి కోల్పోయే మత్స్యకారుల ఎన్యుమరేషన్ ప్రక్రియ ఈనెల 17వ తేదీన ఒక్కరోజు పూర్తి చేయాలని మత్స్యశాఖ నిర్ణయించింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత జీవనోపాధి కోల్పోయే ఒక్కో మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం భృతి అందిస్తుంది.

సముద్రంలో మత్స్య సంపద పెరిగేందుకు వేసవి కాలంలో అనుకూల వాతావరణం ఉంటుంది. చేప, రొయ్య, పీత పిల్లల ఉత్పత్తి జరుగుతుంది. ఆ సమయంలో వేట జరిగితే మత్స్య సంపదకు విఘాతం కలిగే అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి ఏడాది సముద్రంలో వేటను నిషేధం విధించడం పరిపాటిగా మారింది. దీనికి సంబంధించి మత్స్యశాఖ జిల్లా అధికారులు ఇప్పటికే ప్రకటన జారీ చేశారు. సముద్రంలో ఉన్న బోట్లన్నీ ఈనెల 14వ తేదీ అర్ధరాత్రికి ఒడ్డుకు రావాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోని 111 కిలో మీటర్ల సముద్రతీర ప్రాంతంలో వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు ఈ రెండు నెలలు జీవనోపాధి కోల్పోతాయి. జీవనోపాధి కోల్పోయే మత్స్యకారుల ఎన్యుమరేషన్ ప్రక్రియ ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్నారు. ఇంజన్‌లేని ఒక్కో బోటుకు ముగ్గురికి, ఇంజన్‌బోటుకు 6 మందికి, 18 మీటర్ల లోపు మెకనైజ్ బోట్లకు 8 మందికి, 18 మీటర్లకన్నా మించి పొడవు ఉండే బోటుకు 10 మందికి చొప్పున బృతి అందిస్తారు. ఎన్యుమరేషన్ సమయంలో బోటులను జియోటాగ్ చేసి, జీవనోపాధి కోల్పోయే వారిని మత్స్యశాఖ అధికారులు ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. మెకనైజ్డ్ బోట్లు117, మోటరైజ్డ్ బోట్లు 1500లతో పాటు ఇతర బోట్లపై మొత్తం 14 వేల మందికిపైగా మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని అంచనా. ఎన్యుమరేషన్ ప్రక్రియ విడుదల తర్వాత జీవనోపాధి కోల్పోయిన ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున బృతి అందిస్తారు.

నిబంధనల ప్రకారం ఎన్యుమరేషన్

ఎన్.శ్రీనివాసరావు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్, కృష్ణాజిల్లా

సముద్రపు వేటకు వెళ్లే బోటు యజమానులకు నిషేదంపై సమాచారం ఇచ్చాం. 14 అర్ధరాత్రికి బోట్లను ఒడ్డుకు తీసుకురావాలని ఆదేశించాం. నిబంధనల ప్రకారం 17వ తేదీ ఎన్యుమరేషన్ ప్రక్రియ నిర్వహిస్తాం. బోట్లకు నీటి అడుగుబాగంలో ముదురు నీలం, నీటి పై భాగంలో పసుపురంగు ఉండాలి. రిజిస్ట్రేషన్ సంఖ్యను బోటుకు ఇరువైపులా బ్లాక్ కలర్‌తో వేయాలి. బోటుపైనే మత్స్యకారుల ఫొటోలు తీసి ఎన్యుమరేషన్ చేస్తాం.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి మైలవరం : మైలవరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం సచివాలయం 5 పరిధిలో కొనసాగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఒడిఎఫ్ టీం సభ్యుల పర్యటన

ప్రజాశక్తి మైలవరం : ఓడిఎఫ్ టీం సభ్యులు మంగళవారం మండలంలోని తోలుకోడు గ్రామంలో పర్యటించారు. అంగన్వాడి, ఎంపీపీ, ఎంపీయుపి పాఠశాల, ఎస్డబ్ల్యూపిసి షెడ్లు, మురుగునీటి కాలువలు, నివాసాల్లోని మరుగుదొడ్లను, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దుర్గా రెడ్డి, ఉప సర్పంచ్ చంటి,ఓడిఎఫ్ టీం సభ్యులు,పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్స్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా విజయవాడలో పెద్ద ఎత్తున ర్యాలీ, ఎంబీబీకేలో సభ జరుగుతున్నదని, ఈ సభకు సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారని ,ఈసభను జయప్రదం చేయాలని మండల సీపీఎం, సీఐటీయూ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల సీపీఎం పార్టీ సమావేశం నాయకులు నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ సభను సిపిఎం, సిపిఐ రెండు పార్టీలు కలిసి నిర్వహిస్తున్నారని, మేధావులు ప్రజా స్వామ్యవాదులు విద్యావంతులు ప్రజలు కదిలి రావాలని అంబేద్కర్ ఆశయాలు ముందుకు

తీసుకుపోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వల్లభ దాసు గురవయ్య ,సిఐటియు నాయకులు దారా నాగేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిపిఎం పార్టీ నాయకులు తురక కొండలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని పురపాలక సంఘ పరిధిలో 4వ సచివాలయంను మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సచివాలయ రిజిష్టర్లు పరిశీలించారు. వాలంటీర్లు సంక్షేమ పథకాలు అమలులో నిర్లక్ష్యం వహించరాదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలని తెలిపారు. అనంతరం 7వ వార్డు నందు వార్డు కౌన్సిలర్ మరియు వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్ లతో కలిసి శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. సదరు వార్డు నందు శానిటేషన్ విషయమై సంబందిత శానిటరీ మేస్త్రీ ని మందలించారు. విధులలో సమయపాలన లేకుండా వ్యవరిస్తున్న 3వ వార్డు సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ వి. భానుచందర్ ని విధుల నుండి తాత్కాలికంగా నిలుపుదల చేశారు. సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉండి సమాజంలోని పేదలకు దాన ధర్మాలు చేయటం ఎంతో గొప్ప విషయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం లోని జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం మహిళాలకు మంగళవారం కృష్ణప్రసాదు చీరెలను పంపిణీ చేశారు. ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి. చెన్ను ప్రసన్నకుమారి, జడ్పిటీసి. సువర్ణరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెట్లు నరికిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని దబ్బాకుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న గురురాజు చెరువు కట్టపై గల వేప మొదలగు మహావక్షాలను ఎటువంటి అనుమతులు లేకుండా వత్సవాయి గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం, దొంగతనంగా మహావృక్షాలను నరికి దుంగలను దొంగిలించారని గ్రామ కార్యదర్శి లెనిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై అభిమన్యు తెలిపారు. దుంగల విలువ సుమారు లక్షల రూపాయలు ఉంటుందని ఫిర్యాదులో కార్యదర్శి తెలిపారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-గంపలగూడెం : మండలంలోని నెమలి గ్రామంలో మంగళవారం ఉదయం 19 టన్నుల పిడిఎస్ రైస్ విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. తిరువూరు మండలం మును కుళ్ళ కు చెందిన చిట్యాల రామ కనకాచారి మరియు తోటములకు చెందిన సాదినేని నవీన్ కుమార్ ఒక లారీలో తరలిస్తుండగా, వచ్చిన సమాచారం మేరకు ఈ దాడిని నిర్వహించినట్లు తిరువూరు పిడిఎస్డిటి డి శివ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో సిఐ వసంత బాబు, విఆర్ఓ వెంకయ్య ఉన్నట్లు వివరించారు. ఈ విషయమై 6%ూ% కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు.

పూలే ఆశయ సాధనకు యువత నడుం బిగించాలి : మంత్రి

ప్రజాశక్తి-విజయవాడ : పురుష సమాజంలో స్త్రీ వివక్షపై సమాధి కట్టిన మహాత్మాపూలే ఆశయ సాధనకు నేటి యువత పోరాడాలని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. చదువుల తల్లి సరస్వతి ఎలాగో నేటి విద్యార్థినీలకు సావిత్రీభాయి అలా పూజ్యనీయురాలని, రెండు శతాబ్దాల క్రితమే నాటి పరిస్థితులకు ఎదురొడ్డి నిలిచి ఆమె బాలికావిద్యకు నాంది పలికారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో భారత సామాజిక విప్లవోద్యమ పిత మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలు స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అయా కార్పొరేషన్ల చైర్మన్లు కళాక్షేత్రం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన పూల విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలనం గావించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షత వహించారు. గహ నిర్మాణ శాఖామాత్యులు జోగి రమేష్ మాట్లాడుతూ 197 సంవత్సరాల క్రితం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉదయించిన వెలుగు కిరణం పూలే అని అభివర్ణించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీ మార్గాని భరత్, ఎమ్మెల్సీ జంగా కష్ణమూర్తి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తదితరులు మాట్లాడారు. రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ పి. గౌతమ్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ యం. శివరామకష్ణ, ఇండస్ట్రీయల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ టి. జమల పూర్ణమ్మ, శ్రీమతి పడమట స్నిగ్ధ, తన్నేరు నాగేశ్వరరావు, సంపత్ విజేత, అవుతు శ్రీశైలజా రెడ్డి, కలెక్టర్ శ్రీ యస్. ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం** : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడి ఘనంగా నివాళులు అర్పించారు. పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్ అక్కల ప్రసాద్ చెరుకు ఆనందరా వు రాగాల రాము పాల్గొన్నారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అంటూ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ కొనియాడారు. రామకృష్ణ ఆధ్వ ర్యంలో డాక్టర్ నార్ల తాతారావు విద్యుత్ కేంద్రం మెయిన్‌గేట్ వద్ద మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా థర్మల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు పాల్గొని పూలే విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చీఫ్ ఇంజనీర్ డాక్టర్ ఎన్‌టిటిపియస్ పి అశోక్‌కుమార్ రెడ్డి ఛీఫ్ ఇంజనీర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నాగభూషణం పాల్గొన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యాగన్ వర్క్‌షాప్ గుంటుపల్లి వారి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే వేడుకలు నిర్వహించారు. **ప్రజాశక్తి - భవానీపురం** : భవానీపురం ఊర్మిళానగర్‌లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాగరాజన్ పూలే చిత్రపటానికి గాంధీ నాగరాజన్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్.శివరంజని, బంగారు భారతి ,పలువురు మహిళలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కంచికచర్ల** : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం కంచికచర్ల లో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపియం కార్యక్రమంలో జ్యోతీరావు పూలే చిత్ర పటానికి సిఐటియు మండల కార్యదర్శి బెజ్జం భూషణం, శ్రామిక మహిళ నాయకురాలు రామశీత, బేగం తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు,జ్యోతీరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రొంపిచర్ల శ్యాం, నాయకులు గుత్తా రత్నం, ఓంకార్, వేమా వెంకట్రావు, అన్నదాత రామకష్ణ, తాడపనేని లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి-జగ్గయ్యపేట** : స్థానిక విజయవాడ రోడ్డు కమల సెంటర్ నందు ఉన్న పూలే విగ్రహానికి శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పలువురు బీసీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. కే డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్రరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగొండ్లకొండ పాల్గొన్నారు. అలాగే కమల సెంటర్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ పూలమాలవేసి నివాళులర్పించారు. నెట్టెం శివరాం, మైనేని రాధాకష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వర రావు, షేక్ సత్తార్, ధూళిపాళ్ల లక్ష్మణరావు పాల్గొన్నారు.అలాగే జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ ప్రెసిడెంట్ అన్నేపాగ కాంతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎంశోభారాణి పాల్గొని జ్యోతిరావు పూలేచిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళు లర్పించారు. బార్ అసోసియేషన్ సెక్రెటరీమెట్టెల ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు ఇవి జగన్నాధ రావు జూనేబోయిన శ్రీనివాసరావు, గుంటక లక్ష్మీనారాయణ, వైధనుంజయుడు, ఏజీపీ టి.ఎల్. నరసింహారావు , పసుపులేటి సత్య శ్రీనివాసరావు, కళావతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి మైలవరం** : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పులే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అపార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ జ్ఞాన సుందరి తన కార్యాలయంలో జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి - తిరువూరు** : మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు తిరువూరు వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఆయా ప్రాంతాల్లో మంగళవారం నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు ల ర్పించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు శావల దేవదత్తు, తాళ్లురు రామారావు, మహేష్, నగర్ పంచా యతీ చైర్ పర్సన్ గత్తం కాస్తూరి భాయి, వైసిపి నాయకులు చాలమాల సత్యనారాయణ, జి.నాగేశ్వరరావు, కౌన్సిలర్ పరసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు** : స్థానిక టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో, సత్రం సెంటర్ నందు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు

విజయవాడలో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

తిరువూరులో...

కంచికచర్లలో...

నాగేశ్వరరావు అధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తూర్పు దళిత వాడాలో గల జ్యోతి రావు పూలే విగ్రహానికి సర్పంచ్ పద్మ కుమారి ఆధ్వర్యంలో, మండల బీజేపీ,జనసేన అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -విజయవాడ రూరల్** : విజయవాడ రూరల్. మండల పరిషత్ కార్యాలయం లో పూలే చిత్ర పటానికి ఎం పి పి. చెన్ను ప్రసన్న కుమారి,జడ్పిటీసి కాకర్లముడి సువర్ణ రాజు ,ఎంపిడిఓ. బిఎల్వి శేషగిరి రావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. **ప్రజాశక్తి - గంపలగూడెం** : స్థానిక తోట మూలలో గల బాబు జగజీవన్ రావ్, అంబేద్కర్ విగ్రహాల సెంటర్ వద్ద ప్రముఖ సామాజికవేత్త, జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జరుగుగా, మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మాజీ ఎంపీపీ కోట దాసు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొంగల మోజేష్, మాజీ సర్పంచ్ కోట కోటేశ్వరరావు గద్దల ఆదాం, చారి పాల్గొన్నారు.

రైతు సంఘం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-బంటుమిల్లి : అఖిలభారత కిసాన్ సంఘం పిలుపుమేరకు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంటుమిల్లి మండలం ముల్లపర్రు గ్రామంలో రైతు సంఘం జెండా కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఎగురవేశారు. బంటుమిల్లి లో సంఘ కార్యాలయం వద్ద రైతు సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు చేతుల మీదగా జెండా ఎగురవేశారు. అలాగే పెందురు గ్రామంలో ప్రత్తి వీరబాబు చేతులు మీదుగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వన్నెం రెడ్డి రామకృష్ణ, తోట ఆంజనేయులు, బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, గౌరిశెట్టి బాపూజీ, సుంకర వెంకన్న, నాగిశెటి ప్రసాద్, గౌరిశెట్టి నాగేశ్వరరావు, గౌరిశెట్టి రాంబాబు, వెంకన్న, వాసన సురేష్, సి ఐ టి యు నాయకులు మాజేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో ఇంటింటా వెలుగులు

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : కంటివెలుగుతో ఇంటింటా వెలుగులు నిండాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ టి ఎస్ ఎస్ బాలాజీ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నాపురం జెడ్ పి హై స్కూలులో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో కళ్ళు కూడా ఒకటి అని తెలిపారు. కళ్ళు లేనిదే ప్రపంచాన్ని చూడలేమని, అయితే కళ్ళను అశ్రద్ధ చేస్తూ చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. ముస్ముందు మరిన్ని కంటి పరీక్షలు నిర్వహించి నేత్ర బాధితులకు కండ్లద్దాలు అందించేందుకు రెడ్ క్రాస్ సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, రెడ్ క్రాస్ సంయుక్తంగా జిల్లాలోని అన్ని చైల్డ్ సెంటర్లలో బాల బాలికలకు కంటి పరీక్షలు చేసి లోపాలున్న పిల్లలకు కళ్ళజోళ్ళు అందించామని పేర్కొన్నారు. గతంలో ఇదే గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కంటి పరీక్షలలో దృష్టి

లోపం ఉన్న 104 మందికి స్టార్ కాలేజీ డైరెక్టర్ శ్రీరామ్, పెదయాదర సర్పంచ్ గల్లా తిమోతిల ఆర్థిసాజన్యంతో ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శంకర్ నాథ్, ట్రెజరర్ కొండపల్లి రం బాలాజీ, ఎంపి మెంబర్ డా.వీరేంద్రనాథ్, స్థానిక నాయకులు జంపాన సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయిని ఉదయభాను, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సాయి అరుణ్, ఆర్ ఎస్ ఎస్ గ్రామ ప్రముఖులు శ్యామ్, ఎల్వి ప్రసాద్ ఐఇన్స్టిట్యూట్ నేత్ర పరీక్షకులు శశి, భవాని తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్యాకోర్సులతో స్వయం ఉపాధి

ప్రజాశక్తి-ఉయ్యూరు : వత్తివిద్యా కోర్సుల ద్వారా యువతకు స్వయం ఉపాధి చేకూరుతుందని ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి. వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ద్వారా ఉయ్యూరు శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసున్న శిక్షణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వత్తి విద్యా కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో ప్లంబర్ కోర్సు ప్రారంభమైందని, ఈనెల ఆఖరులో అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ కోర్సు ప్రారంభిస్తామని జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు ప్రకటించారు. మరిన్ని వివరాలకు 99081187225, 949199 1954, 939234 5939, 79813684 29 సెల్ నంబర్లను సంప్రదించ

వచ్చని పేర్కొన్నారు. ఎన్ఎసీ ఏడి పవన్, నేక్ సెంటర్ ఇన్చార్జ్ రవిసుధాకర్, వెంకటసందీప్, ట్రైనర్ రంజిత్ ఎన్ఎసీ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెదపూడిలో 'ఫ్యామిలీ డాక్టర్' వైద్య సేవలు

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం పెదపూడి ఉప ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్/104 వైద్య సేవలను 62 మందికి నిర్వహించారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలని పరిశీలించారు. వారి ఎత్తు, బరువు, రక్తహీనత లాంటి అంశాలపై వైద్య నిపుణురాలు డాక్టర్ నిహారిక పరీక్షలు నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. అలాగే రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రత్న కుమారి, డీఈవో కే. కోమలి, ఎం ఎల్ హెచ్ పి కమల, ఆశా వర్కర్స్ డి వెంకటేశ్వరమ్మ, సి హెచ్ భవాని, ఎన్ వెంకటేశ్వరమ్మ, సిహెచ్ భవాని, డ్రైవర్ బి రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. కూచిపూడి లో మొవ్వ

పిహెచ్సి వైద్యనిపుణులు ఎం వేదరాజ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్ష ద్వారా రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులకు ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు ఇంతవరకు ఎవరికి అందలేదని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల కృష్ణా జిల్లా సంఘ అధ్యక్షులు పి రాము కార్యదర్శి తోట వరప్రసాద్లు అన్నారు. బుధవారం స్థానిక సంఘ కార్యాల యంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్.ఔట్ సోర్సింగ్.పార్ట్ టైం.ఉద్యోగులకు ఇంత వరకు వేతనాలు ఇవ్వకపోవడంపై స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష విజయవాడ కార్యాలయం వారిని సంప్రదించగా వారు బడ్జెట్ రాలేదని బడ్జెట్ రాగానే జీతం ఇస్తామని తెలిపారన్నారు. జీతం రావాల్సిన వారిలో ఆరు వేల నుండి 23,500 వరకు చిన్న ఉద్యోగస్తులు కావడంతో వీరికి జీవనం చాలా కష్టతరం గా ఉందన్నారు. అలాగే సమగ్ర శిక్షలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగస్తులు కూడా ఇంతవరకు జీతాలు అందలేదన్నారు. ఈ సమావేశంలో పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా వసంతకుమార్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఉయ్యూరు మండలం ఆకు నూరు సర్పంచ్ గోలి వసంతకుమార్ ఎన్నికయ్యారు. విజయవాడలో సోమవారం జరిగిన సర్పంచ్ల సదస్సులో వసంతకుమార్ తోపాటు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ మంగళవారం ఉయ్యూరులో విలేకరులతో తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీముత్యా లరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచ్ సదస్సులో నూతన కమిటీ ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడుగా కె.శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శిగా సుంకరమా రతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.సుధాకర్, కార్యదర్శిగా మురళీకృష్ణకు నియామక పత్రాలు అందజేసినట్లు రాజేంద్రప్రసాద్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడుగా ఎన్నుకోవడం పట్ల వసంతకుమార్, కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావుకు ధన్యవాదములు తెలిపారు.

అరెస్టుతో ఉద్యమాలు ఆపలేరు

ప్రజాశక్తి-గన్నవరం : అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని సిపిఐ కార్యదర్శి పెద్ది వాసుదేవరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సీపీఐ రాష్ట్ర పార్టీ, దళిత, మైనార్టీ, ప్రజా సంఘాలు చలో విజయవాడ కు వెళ్లకుండా గన్నవరం సీపీఐ కార్యదర్శి పెద్దువాసుదేవ రావు ను,గన్నవరం పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషిని పోలీసులు మంగళవారం ఉదయం హౌస్ అరెస్ట్ చేసారు.

ఆర్‌టిసి స్థలం లీజుకివ్వటాన్ని మానుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ లోని ఖాళీ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1985లో ప్రజల సౌకర్యార్థం బస్టాండు నిర్మాణం కోసం దాతలు భూమును ఆర్టీసీ సంస్థకు ఇచ్చారని చెప్పారు. అప్పటి నుండి ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో భూములు ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న అధికారులు ఖాళీగా ఉన్న స్థలాలను 15 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడానికి నిర్ణయించడం తగదన్నారు. స్థలాలను తర్వాత వాటిని ఆక్రమించే అవకాశం లేకపోలేదని చెప్పారు. ఒక మంచి ఆశయంతో దాతలు ఇచ్చిన స్థలాలను లీజుల పేరుతో దుర్వినియోగం చేయాలని ఆర్టీసీ చూడటం ప్రజా వ్యతిరేక చర్యగా తెలిపారు. స్థలాలను ప్రజల సౌకర్యార్థం ఉంచాలన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రజలతో డిపో ఎదుట ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కె. వెంకటేశ్వరరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, మరియదాసు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా కమిటీ నియామకం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ ఆదేశాల మేరకు క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా కమిటీలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన పలువురిని భర్తీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు పి. జయరాజు మంగళవారం ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొమరవెల్లి కిరణ్ మూర్తి (బాపులపాడు), జిల్లా కార్యదర్శిగా దావులూరు కరుణాకర్ (గన్నవరం), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బొకినాల శామ్యూల్ (వేంపాడు), బొడ్డు బాబురావు (గొల్లనపల్లి)లను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గన్నవరం నియోజకవర్గ కమిటీ నియామకం ఉత్తర్వులుజారీ చేశారు. క్రిస్టియన్ మైనార్టీ సెల్ గన్నవరం నియోజకవర్గ కమిటీని భర్తీ చేసినట్లు జయరాజు ప్రకటించారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆదేశాలకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేశామని జిల్లా అధ్యక్షులు పి. జయరాజు పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీ సెల్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులుగా గన్నవరం మండలం కేసరపల్లి కి చెందిన నీలం సురేష్ రావును నియమించారు. కేసరపల్లి శివారు వి.ఎన్.పురం కాలనీకి చెందిన వడ్లమూడి రాజును గన్నవరం మండల ప్రెసిడెంట్ గా నియమించారు. ఉంగుటూరు గ్రామానికి చెందిన పాస్టర్ బొకినాల ఇస్సాకును ఉంగుటూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమించారు. ఓగిరాలకు చెందిన బేతపూడి బాబును బాపులపాడు మండల క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు పేర్కొన్నారు. వీరందరూ గన్నవరం నియోజకవర్గంలో, క్రిస్టియన్ మైనార్టీల అభ్యున్నతి తో పాటు వైఎస్ఆర్సిపిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు అనునిత్యం పాటుపడతారని పేర్కొన్నారు. వీరు సీఎం జగన్మోహన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే వంశీ అడుగుజాడల్లో ముందుకు సాగుతారని తెలిపారు.

కేంద్రీయ విద్యాలయం అభివృద్ధికి నిధులు మంజూరు: ఎంపి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : స్థానిక కేంద్రీయ విద్యాలయంలో వివిధ అభివద్ధి పనుల కొరకు కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేయనున్నట్లు బందరు ఎంపి బాలశౌరి తెలియచేశారు. మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం ఆయన కంప్యూటర్ లాబ్ ప్రారంభించారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం (కె వి) విద్యార్థులకు అవసరమయిన కంప్యూటర్ల కొరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ నిధులు రూ 10 లక్షలు మంజూరు చేయించామన్నారు. దీంతో 17 కంప్యూటర్లతో కూడిన ల్యాబ్ ప్రారంభించామని తెలిపారు. సుమారు 800 పైగా విద్యార్థిని, విద్యార్థులు ఉన్న కెవిలో సైన్స్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్, ప్లే గ్రౌండ్ అభివద్ధి నిమిత్తం కోటిన్నర మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యాలయం అభివద్ధికి నిధులు మంజూరు చేసినందుకు కెవి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ పన్నుల వసూలు కేంద్రాన్ని పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ లో ప్రధాన గ్రామమైన, విద్యుత్ సబ్ స్టేషన్ కేంద్రమైన నున్న లో విద్యుత్ పన్నుల వసూలు కేంద్రాన్ని వెంటనే పునరుద్ధరణ చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. పక్షం రోజులు గా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వసూలు కేంద్రం అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారు. సచివాలయంలో బిల్లు లు చేస్తుంటే, వారు సర్వీస్ చార్జ్ లు అదనంగా తీసుకుంటున్నారని వినియోగదారులు వాపోయారు. దీనివల్ల తమపై అదనపు భారం పడుతోందన్నారు. పరిసర పది గ్రామాలకు కేంద్రమైన నున్న లో విద్యుత్ పన్నుల వసూలు కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన తెరవాలని వినియోగదారులు కోరారు. కాగా, ఈ విషయం పై ఆ శాఖ ఎడి. బాలాజీ, ఎఇ. రాజశేఖర్ ను 'ప్రజాశక్తి'మంగళవారం వివరణ కోరగా, ఉన్నతధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టానున్నమ్మన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : టిడిపి

ప్రజాశక్తి-వత్సవాయి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని టిడిపి జాతీయ కోశాధికారి రాజగోపాల్ తాతయ్య అన్నారు. వత్సవాయి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గం చూపించారు. వడ్లమూడి రాంబాబు, చావా నాగేశ్వరరావు, మొల కష్టారావు, కొలేటి వెంకటేశ్వరరావు, ములకలపల్లి నవీన్, దొడ్డ హరిబాబు, పెదకాపు రాంబాబు, గండు ముక్కంటి, కోప్పూరి ప్రభాకర్, మల్నేడి వెంకటేశ్వరరావు, కొమ్మినేని శివయ్య పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న నాగిరెడ్డి తదితరులు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం : లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1987–1992 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వెల్వడం మెయిన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రంలో మంగళవారం 400 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. మాగిశెట్టి శివమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని మాగిశెట్టి పుల్లారావు మజ్జిగ కి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు గూడూరు నాగిరెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని పూర్వ విద్యార్థులు,దాతలు సహకారంతో ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనం వెంకటేశ్వరరావు, వేముల సూరయ్య,తాళ్లూరు మురళి, అడ్డగిరి నాగేశ్వరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

నివాళి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జనహిత వేదిక విజయవాడ ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిబాపూ లే జయంతి సభ నగరంలోని యలమంచిలి కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం జరిగింది. సభా కార్యక్రమానికి జనహిత వేదిక అధ్యక్షులు ఉప్పులేటి నేతాజీ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కోటేశ్వరరావు, రిటైర్డ్ ఎస్‌టివో పున్నయ్య, నూతన పాటి మధు, జి. బాబు, లూర్థురాజు, శ్రీనివాస్, జి.బాబు, , ఆదినారాయణ పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల రైతు భరోసా కేంద్రం లో జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో , మండల మరియు గ్రామ స్థాయి వ్యవసాయ అధికారులకు భూసార పరీక్ష – శిక్షణ వారం అనే అంశంపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భూసార పరిరక్షణ , మట్టి నమూనాలు సేకరణ తదితర అంశములపై శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యస్ నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలు రైతులు తప్పనిసరిగా చేయించి, వచ్చిన విశ్లేషణ ఫలితాలను బట్టి వివిధ పంటలకు ఎరువులను సిఫారసు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి డివిజనల్ స్థాయి వరకు ఉన్న వివిధ వ్యవసాయ అధికారులకు ఈ శిక్షణ కార్యక్రమంలో నైపుణ్యాతను పెంచుకొని క్షేత్రస్థాయిలో మిగిలిన అధికారులకు రైతులకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరశింహారావు, జిల్లా వనరుల కేంద్రం విజయవాడ అధికారిణి మాధవీలత, జిల్లా భూసార పరీక్ష కేంద్రం గొల్లపూడి సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మజ, గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త. వెంకట సుబ్బయ్య, జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి అనితభాను, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రస్తుతం గంపలగూడెం మండలంలో 3952 జాబు కార్డుదారులకు పనులు కల్పిస్తున్నట్లు ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి తెలిపారు. గత రెండు వారాల నుండి కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన మంగళవారం నాడు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రస్తుతం పంట కాలువలు రిపేరు, చానల్స్, అమత సరోవర్, మైనర్ ఇరిగేషన్ చెరువుల తవ్వకాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతికూలికి 200 రూపాయలు వచ్చేలా పని కల్పించాలని మేట్లను ఎంపీడీవో ఆదేశించారు. అంతేకాకుండా కూలీలు రాకుండా మాస్టర్లు వేస్తే కఠిన చర్యలకు బాధ్యుల వుతారని హెచ్చరించారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చేసిన పనికి సొమ్ము తీసుకునేలా ఉండాలని కూలీలకు వివరించారు.

చెక్కు అందిస్తున్న ఉదయభాను

వైఎస్ఆర్ బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఏనుగంటి నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన వైఎస్సార్ బీమా నుండి 5 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాజర్, గ్రామ నాయకులు కాటేపల్లి రవి, కొలిపాక వెంకట్రావు, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎపి జెన్‌కో, ఎపి ట్రాన్స్‌కో ఎండిగా, సిఎండిగా 4 సంవత్సరాలు పదవీ బాధ్యతలు చేపట్టి రెండు సంస్థలకు ఎనలేని వన్నె తెచ్చిన బి. శ్రీధర్ పొల్యూషన్ బోర్డు కార్యదర్శి గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయన్ను ఎపి జెన్‌కో ఎపి ట్రాన్స్‌కో డైరెక్టర్లు, సీఈలు, ఎస్సీలు, విద్యుత్ సౌధ సిబ్బంది, ట్రేడ్ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు సన్మానించారు. పవర్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 129 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి సుబ్బారెడ్డి యూనియన్ అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గంపలగూడెం : స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద ఘనంగా ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం సాయంత్రం జరిగింది. మొదటగా సీనియర్ రైతు సంఘం నాయకులు చెరుకు వీరారెడ్డి పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి గుంటుపల్లి వీరభద్రం, ఎన్టీఆర్ జిల్లా సంఘం అధ్యక్షుడు గువ్వల సీతారాంరెడ్డి ,సిఐటియు నాయకులు జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపి, వీరబాబు, కొండలు, తేళ్లూరి శాంత కుమారి తదితరులున్నారు.

స్వామీనాధన్ కు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్, నున్న గ్రామంలోని చినకంచి లో వేంచేసి ఉన్న సంతాన సుబ్రహ్మణ్య స్వామి వారైన శ్రీ స్వామి నాదన్ షష్టి మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థాన వ్యవ స్థాపక ధర్మకర్తలైన మాగంటి మధరావుశర్మ దంపతులు, మొక్కపాటి శివ సుబ్రహ్మణ్యం దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చినకంచి ట్రస్టీ మొక్కపాటి శర్మ, యోగాచార్య పొలారెడ్డి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎటిఎంలో చోరీకి యత్నం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం రాయనపాడు ప్రాంతంలో ఎస్‌బిఐ ఏటిఎంలో గుర్తుతెలియని వ్యక్తులు జొరబడి పలుగులతో ఏటిఎం మెషి న్ని పగులగొట్టారు. ఈ నేపధ్యంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు పోలీసులను చూసి పారిపోతున్న నిందితులను ఇబ్రహీం పట్నం సిఐ పి. శ్రీను చాకచక్యంగా పట్టుకున్నారు. మంగళగిరి నుండి సిసి పుటేజీలను చూసి అందించిన సమా చారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీను తెలిపారు.

ఘనంగా పాఠశాల వంద సంవత్సరాల వేడుక

ప్రజాశక్తి-వీరులపాడు : మండలంలో వీరులపాడు మండల ప్రజా పరిషత్ మండల మెయిన్ పాఠశాలలో 100 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన వారు ఉన్నత స్థాయి ఎదిగిన వారు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఇదే పాఠశాల చదివిన విద్యార్థి విద్యార్థులు చాలామంది ప్రయోజకులుగా ఇంజనీర్లుగా డాక్టర్లుగా న్యాయవా దులుగా ఉపాధ్యాయులుగా రాణించారని ఇదే పాఠశాల విద్యార్థి కనకదుర్గ ఇదే పాఠశాల చదివి ఇదే పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా ప్రస్తుతం పని చేస్తున్నారని వాసిరెడ్డి కనక దుర్గ ఆధ్వర్యంలో లోనే శతదించి ఉత్సవాలు నిర్వహించుకోవడం గ్రామానికి గర్వకారణం అని పలువురు వక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గ్రామానికి చెందిన సర్పంచి సురేష్, ఎంపీటీసీ ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ పాఠశాల పూర్వ విద్యార్థి వట్టికొండ చంద్రమోహన్, చావా శివాజీ, వట్టి కొండ పార్థసారధి కోడూరు నాగమణి తదితరులు హాజరై పాఠశాల అభివృద్ధి చేయడానికి దుర్గ నిర్వహించిన పాత్ర పై పలువురు అభినందించారు. చాలాకాలం తర్వాత పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించడం వల్ల 70 సంవత్సరాలు నుండి 80 సంవత్సరాలు వరకు చదివిన చాలా మంది ఈ సభకు హాజరై ఒకరి జ్ఞాపకాలు మరొకరు పాలుపంచుకున్నారు. అనం తరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చంద్రబాబు సభను జయప్రదం చేయాలి

మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి...ఇదేమి ఖర్మ మన మచిలీపట్నానికి' కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం మచిలీపట్నం వస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర చెప్పారు. మంగళవారం స్థానిక హిందూ కళాశాల మైదానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళా తీసిందన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి ఒక్క పరిశ్రమ తీసుకురాకపోగా, బాగా ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టాడన్నారు. దీనివల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. బందరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. అవినీతి పెచ్చుమీరిపోయిందన్నారు. వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు విసిగిపోయి చంద్రబాబు నాయుడు పరిపాలన కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని గుర్తుచేశారు. చంద్రబాబునాయుడు బుధవారం మచిలీపట్నంలో నిర్వహించే రోడ్ షో, బహిరంగ సభలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు మూడు స్తంభాల సెంటర్ నుండి కోనేరు సెంటర్ మీదుగా రేవతి సెంటర్, రామానాయుడుపేట సెంటర్ నుండి బచ్చు పేట వెంకటేశ్వర స్వామి గుడి వరకు రోడ్ షో లో పాల్గొంటారన్నారు. అక్కడ నుండి కాలిబాటన సభ ప్రాంగానానికి చేరుకుంటారని తెలిపారు. మాజీ ఉపసభాపతి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పరిపాలన కోసం ప్రజలందరూ ఎంతో ఆశాగా ఎదురుచూస్తున్నారన్నారు. కాబట్టి పార్టీలకు అతీతంగా రోడ్ షో లో బహిరంగ సభలో పాల్గొని చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మోటమర్రి వెంకట బాబా ప్రసాద్,కుంచె నాని, ఇలియాస్ పాషా, వెంకన్న, పల్లపాటి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ : బుధవారం మచిలీపట్నంలో జరిగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి కార్యకర్తలు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న పిలుపునిచ్చారు మంగళవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ స్వగృహానికి విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే అవనిగడ్డలో మండలి బుద్ధ ప్రసాద్‌లు అధికారంలోకి రావాలని కోరారు. చంద్రబాబు నాయుడు మూడు రోజులపాటు కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా మచిలీపట్నం రానున్నారని ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు అవనిగడ్డ నుండి తెలుగుదేశం కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని కోరారు. అవనిగడ్డలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా బుద్ధ ప్రసాద్ హయాంలోనే జరిగిందేనన్నారు. వైసీపీ నుండి గెలిచిన శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని విమర్శించారు. ఇసుక, మట్టి, మద్యం అవినీతిలో మునిగి తేలుతున్నారన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోవడంతో రాష్ట్రంలోనూ, అవనిగడ్డ నియోజకవర్గం లోను అభివృద్ధి జరగక ప్రజలు ఎంతగానో ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ బుధవారం మచిలీపట్నంలో జరిగే సభ చంద్రబాబు కోసం జరుగుతున్న సభ కాదని మనకోసం జరుగుతున్న సభగా ప్రజలు గుర్తించాలని కోరారు. అభివద్ధికి ఆమడ దూరంలో రాష్ట్రం ఉందని మనల్ని చూసి ఇతర రాష్ట్రాల వారు జాలి పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో రహదారులు అద్వానంగా తయారైనప్పటికీ వాటి అభివృద్ధి గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం కేంద్రానికి ఎదురు చెప్పడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటే విశాఖ ఉక్కుకు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణాలు ప్రజల కోసం కాకుండా స్వప్రజనాల కోసమే చేస్తున్నారన్నారు. ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని కలసి రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడగకుండా బాబాయి హత్య కేసులో తమ్ముడిని అరెస్టు చేయొద్దని, ఈడీ కేసులలో అరెస్టులు వద్దనీ, రాష్ట్రానికి అప్పులు కావాలని అడగటానికి మాత్రమే వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మోపిదేవి జెడ్పీటీసీ మేడ బలిమి మల్లికార్జునరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మాజీ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు మండవ బాలవర్ధిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి నాయకుడు ఆరుమళ్ల కృష్ణారెడ్డి కోరారు. బుధవారంనాడు సాయంత్రం 4:00గంటలకు మచిలీపట్నంలో హిందూ కాలేజీలోనూ, గురువారంనాడు సా యంత్రం నాలుగు గంటలకు గుడివాడలోని కోదండ రామయ్యఇంజనీరింగ్ అండ్ పాలిటెక్నికల్ కళాశాలలో, 14న సాంయత్రం 4 గంటలకు నూజివీడులో జరిగే సభల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పమిడిముక్కల : బుధవారం నుంచి మూడురోజులపాటు జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా కోరారు.

మాట్లాడుతన్న బుద్ధా వెంకన్న

వైసిపి పాలన మరో 10 నెలలు మాత్రమే

టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనకు ఇంకా పది నెలలే సమయం ఉందని ఆ తర్వాత ఇంటిదారి పట్టడం ఖాయమని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి వ్యాఖ్యానించారు. మంగళవారం హనుమాన్ జంక్షన్‌లో అక్రమ అరెస్టుకు గురైన టిడిపి మహిళా నేత కళ్యాణి కుటుంబాన్ని ఆయన కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో పట్టాభి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ చేస్తున్న దుర్మార్గాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో టిడిపి నాయకులు, కార్యకర్తలను అదుపు చేయలేరన్నారు. జైల్లో పెట్టినా తిరిగి బయటకు వచ్చి పసుపు జెండా పట్టుకుని జనం కోసం తిరుగుతామన్నారు. జైలు నుంచి కళ్యాణిని బయటకు తీసుకువచ్చేందుకు టిడిపి రాష్ట్ర నేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో లాయర్లు కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆమె జైలు నుంచి బయటకు వస్తారన్నారు. ఆ తర్వాత పసుపు జెండా పట్టుకుని పార్టీ కోసం పని చేస్తారన్నారు. పోలీస్ అధికారులు కళ్యాణి అరెస్టు చేసిన తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ రాష్ట్రంలో పోలీసు అధికారులు వైఖరిని మార్చుకోకుంటే తర్వాత తగిన మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవ్వటం ఖాయమన్నారు. త్వరలోనే వైసిపి ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. అరాచక పాలన సాగుతోందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి వాళ్ళను ఇబ్బంది పెట్టిన ఏ అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. కళ్యాణి భర్త పైన పోలీసులు కేసు పెట్టి స్టేషన్ చుట్టూ తిప్పడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పట్టాభి

అన్నదానం చేస్తున్న ఎస్‌పి పి.జాషువా

అన్నదానం ఎంతో గొప్పది : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మనిషికి భోజన సదుపాయాన్ని కలుగ చేస్తే ఆత్మసంతృప్తి కలుగుతుందని జిల్లా ఎస్పీ పి.జాషువా అన్నారు. ఈ నెల 3 వ తేదీ నిర్వహించిన శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పోలీసు వెల్ఫేర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన పోలీస్ సిబ్బంది, కుటుంబసభ్యులు, స్థానికులకు స్వయంగా ఎస్పీ వడ్డించారు. సరదాగా కొంత సమయం అక్కడే గడిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో అన్నదానానికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. ఆకలితో ఉన్న వారికి పట్టెడు అన్నం పట్టడంతో కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిదన్నారు. మనిషికి ధన రూపంలో ఎంత సాయం చేసినా సంతృప్తి ఉండదని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

మున్సిపల్ కాంట్రాక్టర్ల నిరసన

ప్రజాశక్తి-గుడివాడ

గత రెండేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ మున్సిపల్ కాంట్రాక్టర్లు మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాల వద్ద మంగళవారం నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ల అసోసియేషన్ నాయకులు పాలంకి సారదీబాబు, ఎం.ఆర్.డి ప్రసాద్, ఆర్.మురళీ, రాజనాల సాయి మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో మార్చి 31లోపు బిల్లులు చెల్లించని సంఘటన ఈ ప్రభుత్వంలో చూశామన్నారు. సిఎఫ్ఎంఎస్ పద్ధతి తీసివేసి కొత్త పద్ధతి ద్వారా ఆన్‌లైన్ ద్వారా అములు చేయడం వల్ల ఒక్క బిల్లు కూడా రాలేదన్నారు. రాష్ట్రప్రభుత్వం కాంట్రాక్టర్లను వీధిన పడేలా చేసిందన్నారు. వెంటనే మున్సిపల్ కాంట్రాక్టుర్లుకు రావాల్సిన రూ. 4కోట్లు చెల్లించాలని కోరారు. తమ పిల్లలు, కుటుంబ సభ్యుల బంగారు ఆభరణాలను బ్యాంకుల్లో తనఖాకు పెట్టి కాంట్రాక్టు వర్కులు చేశామన్నారు. ఇప్పుడు బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవటంతో తాము అప్పుల ఊబిలోకి కూరుకుపోయామన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల అప్పారావు, కిషోర్, మురళీ, వీర్ల వెంకటేశ్వరావు, ఆలపాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కాంట్రాక్టర్లు

అవనిగడ్డ ఎస్ఐ పోస్టును భర్తీ చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డ పోలీస్ స్టేషన్ కు ఎస్ఐ నియమించాలని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి న్యాయవాది కర్ర సుధాకర్ కోరారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మూడు నెలల నుండి ఇప్పటివరకు ఎస్ఐ నియామకం జరపకపోవడం పరిపాలన వైఫల్యమని విమర్శించారు. ఈ ఏడాది జనవరి 16న జరిగిన సీతా లంకకు చెందిన మేడికొండ అనిల్ కుమార్ అత్య అనంతరం అప్పటి ఎస్సై కే శ్రీనివాసు ను ను వి ఆర్ కు పంపారని అప్పటినుంచి ఇప్పటివరకు ఈ స్టేషన్కు ఎస్సై నియమించకపోవడం పోలీసు యంత్రాంగ వైపల్యమేనని తెలిపారు. ఎస్సై లేకపోవడంతో అవనిగడ్డ మండల పరిధిలో కోడిపందాలు, పేకాట జోరుగా సాగుతున్నాయన్నారు. గంజాయి అమ్మకాలు రోజురోజుకూ పెరిగిపోయి యువత మత్తుకు బానిసలై పెడదారులు పడుతున్నారన్నారు. మత్తులో అనేక నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అందువల్ల ఇప్పటికైనా జిల్లా పోలీసు యంత్రాంగం స్పందించి అవనిగడ్డ పోలీస్ స్టేషన్కు రెగ్యులర్ ఎస్ఐని నియమించాలని సుధాకర్ కోరారు.

వికసించిన 'బ్రహ్మకమలం' పుష్పం

ప్రజాశక్తి-గన్నవరం

హిమాలయాల్లో మాత్రమే వికసించే అరుదైన 'బ్రహ్మకమలం' పుష్పం గన్నవరంలో పుష్పించింది. రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.సాంబశివరావు సోదరి స్వరాజ్యం స్వగృహంలో సోమవారం రాత్రి 11:30 గంటల నుంచి పుష్పించడం ప్రారంభించింది. 12:30 గంటలకు పూర్తిగా వికసించింది. పరమ శివునికి అత్యంత ప్రీతి పాత్రమైన ఈ పుష్పం హిమాలయాల్లో ఏడాదికి ఒక మారు మాత్రమే పూస్తుందని స్వరాజ్యం తెలిపారు. బ్రహ్మకమలం పుష్పించడంతో ఇంటి వారితో పాటు స్థానిక విద్యానగర్‌లోని పలువురు వచ్చి పూజలు నిర్వహించారు. ఈ పుష్పం మంగళవారం 10 ఉదయం గంటల సమయానికి పూర్తిగా ముడుచుకు పోయింది. చిన్న మొక్కగా ఉన్నప్పుడు గృహిణి స్వరాజ్యం మూడేళ్ల కిందట హైదరాబాద్ నుంచి తెచ్చారు. ఇప్పటికీ అది పుష్పించింది. ఈ పువ్వు హిమాలయాల్లో మాత్రమే లభిస్తుంది. మునులు, ఋషులు, తపశ్విలు ఈ పువ్వుతో శివుణ్ణి పూజిస్తారని స్థానికులు పేర్కొన్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారం

- 14న ప్రారంభ సభకు హాజరుకానున్న ప్రకాష్‌కరత్, బినయ్ విశ్వమ్
- సిపిఎం, సిపిఐ నేతలు దోనేపూడి కాశీనాథ్, కోటేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని మోడీ-బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 26 వరకు "మోడీ హఠావో-దేశ్ బచావో" పేరుతో విజయవాడలో పెద్ద ఎత్తున నిర్వహించే ప్రచార భేరి కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు కోరారు. స్థానిక సిపిఐ నగర కార్యాలయం దాసరి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజ్యాతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ దేశ వ్యాప్త ప్రచారంలో భాగంగా విజయవాడలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాన్ని ఇరు పార్టీల శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, అక్కడి నుంచి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం వరకు మహా ర్యాలీ ఉంటుందన్నారు. ఎంబి భవన్‌లో ప్రచార భేరి ప్రారంభ సభ జరుగుతుందన్నారు. దీనిలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్‌కరత్, సిపిఐ జాతీయ కార్యదర్శి, ఎంపి బినయ్ విశ్వం, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి శ్రీనివాసరావు, కె రామకృష్ణ ముఖ్యఅతిధులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెట్టడమే మోడీ ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. ప్రజలపై వివిధ రూపాల్లో పన్నుల భారాలు మోపుతూ, బడా కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పిస్తూ బిజెపి ప్రభుత్వం దేశాన్ని దివాళా తీయిస్తుందని అన్నారు. మోడీ విధానాలు ప్రజలకు మేలు చేసేవిగా లేకపోగా, దేశాన్ని అధోగతిపాలు చేసేవిగా ఉన్నాయని అన్నారు. మోడీ విధానాలను కేరళ, తెలంగాణా, బెంగాల్ లాంటి రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వ్యతిరేకిస్తుంటే...మోడీకి లొంగిపోయిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవే విధానాలు అమలు చేస్తూ ప్రజలపై వివిధ రూపాల్లో భారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చే సమయములో రూ.400 ఉన్న గ్యాస్ కాస్త నేడు 1200 వరకు చేరిందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా లేదని, విశాఖ స్టీల్ ప్రయివేటీకరణ చేస్తున్నా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలో ఎటువంటి కదిలిక లేకపోవడం అత్యంత సోచనీయమన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై పది వేల కోట్లు భారం మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలనే పిలుపుతో జరిగే ఈ ప్రచార భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ, సెంట్రల్ సిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, సిపిఐ నాయకులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు పాల్గొన్నారు.

మోడల్ ఎస్‌టిపిగా అభివృద్ధి చేయాలి: కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: సూయోజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పునరుద్ధరణ పనులు నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా త్వరగా పూర్తి అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ అధికారులను ఆదేశించారు. రామలింగేశ్వర్‌నగర్‌లోని 15, 16

డివిజన్ల పరిధిలో ఉన్న 20 ఎంఎల్‌డి సూయోజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం నగర కమిషనర్ పరిశీలించారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్ పునరుద్ధరికరణ అభివద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించేలా అధికారులు నిరంతర పర్యవేక్షించాలన్నారు. ప్లాంట్‌లోని నూతనంగా టాయిలెట్స్, కాంపౌండు వాల్ నిర్మాణం, గ్రీనరీని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు.

మొదటిపేజీ తరువాయి

నీట్‌గా... 'నీటి మీటర్లు'

లక్ష్యాన్ని చేరుకునేందుకు రెండో కంటికి కూడా తెలియనీయకుండా అత్యంత రహస్యంగా నీటి మీటర్లను బిగించడానికి సంబంధించిన వర్క్స్‌ను విజయవాడ నగరపాలక సంస్థ చకచకా చేసుకుంటూ పోతోంది. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్ (అధికార వైసిపి కార్పొరేటర్) హౌసింగ్‌బోర్డు ఆఫీసు చుట్టుపక్కల వీధుల్లో నీటి మీటర్లు బిగింపుకు అవసరమైన గ్రౌండ్ వర్క్ నగరపాలక సంస్థ ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద సదరు కాంట్రాక్టర్లు చేసుకుంటూ పోతున్నారు. ఒక్క మీటర్ల బిగింపు పని మాత్రం జరగటలేదు. కానీ...మిగిలిన వర్క్ మొత్తం పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ వ్యవహారాన్ని విఎంసి అధికారులు అత్యంత రహస్యంగా ఉంచుతున్నారు. ప్రతి ఇంటి ముందు రోడ్డును అడ్డంగా తవ్వేస్తూ... వాటర్ పైప్‌లైన్‌ను ప్రతి ఇంటికీ బిగించే పని ముమ్మరంగా జరుగుతోంది. ఈ ప్రక్రియ ఎక్కడైనా బయటకు తెలిస్తే అసలుకే మోసం అన్న రీతిలో విఎంసి అధికారులు గుట్టుచప్పుడు కానీయకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది. విచిత్రకరమైన విషయం ఏమిటంటే...కనీసంగా పైప్‌లైన్‌లు ఎందుకు వేస్తున్నారో...వాటిని తమ ఇళ్లకు ఎందుకు బిగిస్తున్నారో కనీసంగా కూడా సమాచారం ఇవ్వకుండానే ఇదంతా చేసుకుంటూ పోతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఈ సీక్రెట్ తతంగం వెనుకాల పెద్ద కథే ఉందని చెప్పక తప్పదు. ఈ నీటి మీటర్ల అంశం ఇటీవల జరిగిన కౌన్సిల్‌లో పెద్ద రగడ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అధికార వైసిపి ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుకు మధ్య పెద్ద వివాదం చోటు చేసుకోవడం, సవాల్...ప్రతి సవాల్ దాక వెళ్లడం అందరికీ విధితమే. విజయవాడ నగరం పరిధిలో ఇళ్లకు నీటి మీటర్లను ఎక్కడైనా బిగించడం కానీ,వాటిని అమలు చేయడం కానీ జరగదని, లేనిపోనీ ఆరోపణలు చేస్తున్న బోయి సత్యబాబు రాజీనామా చేయాలని ఆ సమావేశంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేయడం, నీటిమీటర్ల బిగించిన అంశాన్ని నిరూపిస్తే ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో పాటు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి రాజీనామా చేస్తారా? అంటూ అటు కౌన్సిల్ లోపల, బయట ఆదే స్థాయిలో బోయి సత్యబాబు సవాల్ చేయడం తెలిసిందే. ఈ అంశం అంతటితో ఆగలేదు. నియోజకవర్గం ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి, రాజకీయంగా విలువలు ఉంటే ఎమ్మెల్యే మల్లాది విష్ణు తాను అన్న మాటపై నిలబడాలని, సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని మధురానగర్‌లో వందల సంఖ్యలో ఇళ్లకు నీటి మీటర్లు బిగించిన అంశాన్ని తాము నిరూపించడానికి సిద్ధమని సిపిఎం నేతలు చిగురుపాటి బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, బోయి సత్యబాబుతో కలిసి శ్రీశ్రీ భవన్‌లో గత నెలలో విలేకరుల సమావేశంలో చేసిన సవాల్‌పై నేటికీ ఎమ్మెల్యే వైపు నుంచి ఏమాత్రం స్పందన కనిపించకపోగా, ప్రస్తుతం హౌసింగ్ బోర్డు కాలనీలో నీటిమీటర్లు బిగింపుకు జరుగుతున్న వర్క్స్‌పై కానీ, అంతక ముందు మధురానగర్‌లో ఇళ్లకు బిగించిన నీటిమీటర్ల వ్యవస్థపై ప్రజల్లో పెల్లుబికిన నిరసనలు, సిపిఎం, ఇతర రాజకీయపక్షాల ఆందోళనలపై ఎమ్మెల్యే మల్లాది విష్ణు కానీ, ఆపార్టీ నేతలు ఏమి సమాధానం చెప్తారని విపక్షాలు మండిపడుతున్నాయి. అమృత్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 24 డివిజన్లలో (ప్రతి నియోజకవర్గంలో ఎనిమిది డివిజన్లు) 25 వేల నీటి మీటర్లను తొలుత ప్రయోగాత్మకంగా బిగించి ఈ పథకాన్ని అమలు చేయాలని విఎంసి అధికారులు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నా...ప్రజలు, విపక్షాల నుంచి అడుగడుగునా అనేక ఆటంకాలు, అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో 42వ డివిజన్‌లో ఈ స్కీమ్‌ను అమలు చేయడానికి అధికారులు చేపట్టిన వర్క్స్ పట్ల విపక్షాలు మండిపడుతున్నాయి.

వర్క్స్ తక్షణం నిలుపుదల చేయాలి

బోయి సత్యబాబు, సిపిఎం ఫ్లోర్‌లీడర్



24 గంటలు మునిసిపల్ వాటర్ సరఫరా పేరుతో ఇళ్లకు నీటి మీటర్లు బిగించి, నీటి వాడకాన్ని బట్టి నీటి మీటర్ తిరుగుతుంది. నీటి మీటర్ రీడింగ్‌ననుసరించి వాటర్ చార్జీలు వసూలు చేస్తారు. నగరానికి పక్కనే ఉన్న కృష్ణానదిలోని వాటర్‌ను కూడా ఒక సరుకుగా చేస్తున్నారు. ఉచితంగా మంచినీటిని ప్రజలకు అందించాలనే ప్రాథమిక హక్కును విఎంసి హరిస్తోంది. దీనిని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుంది. నీటి మీటర్ల వ్యవస్థను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన వైసిపి, ప్రస్తుతం అవే విధానాలు అమలు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

బలహీన వర్గాలకు అందని ద్రాక్షగా రాజ్యాధికారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాజ్యాధికారం బలహీన వర్గాలకు అందని ద్రాక్షగా మిగిలిపోయిందని బిసి

ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వి. రావు తెలిపారు. మంగళవారం చిట్టినగర్ కెఎల్ రావు నగర్‌లో గల బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే 196వ జయంతిని పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుతగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌వి రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అయినా రాజ్యాధికారం బలహీన వర్గాలకు అందని ద్రాక్షగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పార్టీలు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధా నాగేశ్వరరావు, బాయన బాపూజీ, బాయన శేఖర్‌బాబు, న్యాయవాది పిళ్లా రవి, జోగి నాగేశ్వరరావు, పొట్నూరి రమేష్ పాల్గొన్నారు. అనంతరం డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ రాధాకుమారి 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

డివైఇఒగా వెంటప్పయ్య బాధ్యతలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఎమ్‌డిఓ సమావేశ మందిరంలో నందిగామ ఉపవిద్యాశాఖాధికారి సమావేశం ఏర్పాటు చేశారు. నందిగామ డివైఈవో ఎమ్ వెంకటప్పయ్య బాధ్యతలు చేపట్టారు. నందిగామ డివిజన్‌లోని 13 మండలాల యమ్‌ఈవోలు ఇబ్రహీంపట్నంలోని

4 హైస్కూళ్ళు కాంప్లెక్స్ చైర్మన్‌లోతో ప్రభుత్వ పాఠశాలలో పథకాల అమలు తీరును సమీక్ష జరిపారు. నాడు నేడు జగనన్న గోరుముద్ద జగనన్న విద్యాకానుక అమలు తీరును సమీక్షించారు. పదవతరగతి విద్యార్థులు వారి ఉత్తీర్ణత శాతం పరీక్షల సన్నద్ధత గురించి హైస్కూల్ హెచ్‌ఎమ్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లస్టర్ పాఠశాలలను తరచుగా హైస్కూల్ హెచ్‌యమ్‌లు సందర్శించాలని ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల అభ్యసన స్థాయిని పర్యవేక్షించాలని ప్రాథమిక స్థాయిలోనే చదవటం వ్రాయడం వర్క్‌బుక్ కరక్షన్‌ను హై స్కూల్ హెచ్‌యమ్‌లు పరిశీలించాలని అన్నారు. జిల్లాను డివిజన్‌ను ప్రథమ స్థానంలో నిలిపేలా మంచి ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలని సూచించారు.

సమిష్టి కృషితోనే ప్రగతి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

విపత్కర పరిస్థితుల్లో సవాళ్లను అధిగమించి విద్యుత్ రంగం ప్రగతి బాట పట్టడం వెనుక ఉద్యోగులందరి కషి ఎంతో ఉందని సీనియర్ ఐఎఎస్ అధికారి బి.శ్రీధర్ అన్నారు. సుదీర్ఘకాలం ఏపీ జెన్‌కో ఎండీగా, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించి బదిలీ అయిన సందర్భంగాఉద్యోగులందరూ కలిసి విద్యుత్ సౌధలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు మాట్లాడుతూ శ్రీధర్ తనకు మార్గదర్శకులని, చాలా విషయాల్లో ఆయనను అనుకరిస్తున్నానని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్‌కో డైరెక్టర్లు సయ్యద్ రఫి (హెచ్‌ఆర్), చంద్రశేఖర్ రాజు (థర్మల్), అంటోనీ రాజ్ (కోల్), సత్యనారాయణ (హైడల్), ట్రాన్స్‌కో జేఎండీ మల్లారెడ్డి, డైరెక్టర్లు భాస్కర్, వీరభద్రారెడ్డితోపాటు ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE::AT VIJAYAWADA
O.S.No.271/2021

Between:-
Aravapalli Durga Prasad ...Plaintiff
And
Pothina Venkateswara Swamy @ Swamy ...Defedant

Pothina Venkateswara Swamy @ Swamy S/o.Late Prakasa Rao, Mullapudi Heights, V.S.Street, Besides SRR College Machavaram, Vijayawada.

Defedant take summons in the above suit filed against you by the Plaintiff for recovery of the advance amount of Rs.4,46,754/- The said suit Stand posted to 15-06-2023 for your appearance at 10-30 A.M. before this Hon'ble Court on that day.

//By Order//

Vijayawada,
Dt.10-04-2023

Kollipara Kumar,
Advocate for Plaintiff,
Beside Hotel Ilapuram Smart,
Ramarao Street,
Gandhinagar,
Vijayawada-3

InThe Court of The Principal Junior Civil Judge: at Vijayawada
O.S.No.1994/2021

Between:
State Bank of India, NTR Circle Branch, Vijayawada ....Plaintiff
and
Bejjanki Mahesh ...Defendant
To,
Bejjanki Mahesh S/o. Siva Sankara Prasad, R/o. D.No.74-23-12/5, Venkatappayya Street, Ashok Nagar, Vijayawada-520007

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు శ్రీ కోర్టువారు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున సదరు ప్రతివాది అయిన బెజ్జంకి మహేష్ ది.10-05-2023 వ తేదిన ఉదయం గం॥10-30 ని॥లకు శ్రీ కోర్టువారి ముందు ప్రత్యక్షంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా:10-05-2023

ఇట్లు
V.Raja Suresh,
Advocate
D.No.41-18-53,
Krishnalanka.
Vijayawada-13,
Cell:9346221022

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, VIJAYAWADA.
I.P.No.40/2019

Between:
Pothuraju Padmavathi ...Petitioner
And
Rallapalli Chakradhara Rao and two Others ...Respondents
To,
(R1) Rallapalli Chakradhara Rao, S/o. Rallapalli Dilip Kumar, Hindu, aged about 44 years, Presently residing at Door No. 20-11-41-5, Behind Bhashyam School, Parasupet, Machilipatnam-2.
(R2) Rallapalli Udaya Pavani, W/o. Rallapalli Chakradhara Rao, Hindu, aged about 39 years, Presently residing at Door No. 20-11-41-5, Behind Bhashyam School, Parasupet, Machilipatnam-2.

The Petitioner has filed the above numbered Insolvency Petition (Creditor I.P.) against you and another. If you have got any objections you may appear before this Hon'ble Court at 10-30 A.M., on 25-04-2023 either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

Hearing Date:25-04-2023

//By order of the Court//

Vaddi Srinivasa Rao,
Advocate, 23-34-48,
Manepallivari Street, Lakshminagar,
S.N.Puram, Vijayawada-520011.

జిల్లావ్యాప్తంగా పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

మహాత్మా జ్యోతిబా పూలే 196 జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా మంగళవారంనాడు ఘనంగా జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గుడివాడ : స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరరావు, నల్లగట్ల స్వామిదాసు ఘన నివాళులర్పించారు. సుకవాసి శ్రీనివాసరావు, దింట్యాల రాంబాబు, వాసే మురళీ, సన్యాసిరావు, శొంఠి రామకృష్ణ, గోవాడ శివా, యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధకార్, షేక్ జానీ షరీఫ్ పాల్గొన్నారు. స్థానిక శరత్ థియేటర్‌లో వైకాపా ఆధ్వర్యంలో వైకాపా పట్టణాధ్యక్షుడు గోర్ల శ్రీను నివాళు లర్పించారు. ఎంవి నారాయణరెడ్డి, నైనవరపు శేషుబాబు, చుండూరి శేఖర్, అగస్త్యరాజు, కొంకితల ఆంజనేయప్రసాద్, వెంపటి సైమన్, రమణకుమార్, మూడేడ్ల ఉమా, చింతల భాస్కరరావు, సింగిరెడ్డి గగారిన్, వైసీపీ బీసీ సెల్ నేతలు పాల్గొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు యార్రబోతు అర్జున్, బీసీ సంఘం ఆధ్వర్యంలో దారం నరసింహారావు, రావులకొల్లు మల్లేశ్వరరావు, యామినిదేవి, రమణ కుమార్, నైనవరపు శేషుబాబు నివాళులర్పించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో కాంగ్రెస్ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర నాయకులు వెంపటి సైమన్, కె.జె.విక్టర్‌పాల్ నివాళులర్పించారు. ఏలేటి విలియం జోషి, మందా సువర్ణ బాబు, జాలాది పండు, విజయరాజు పాల్గొన్నారు. **గన్నవరం :** వైసిపి కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజిబెత్ రాణి, ఎస్సీ సంఘం నాయకులు మెండెం రాంబాబు, వెంకటేశ్వరరావు, మేచినేని బాబు, లుక్కా ప్రసాద్ నివాళులర్పించారు. గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, కోశాధికారి గంపా సాంబశివరావు, వాకర్లు వి.విజయకుమార్, దోనవల్లి నాగేశ్వరరావు, పువ్వల ఆదినారాయణ (బాబ్జి), టంకాల జగన్ నివాళు లర్పించారు. **ఉయ్యూరు :** స్థానిక శాఖా గ్రంథాలయంలో దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. దళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ మాట్లాడారు. సాకి రాజేష్, మహాంకాళి పవన్ ఫణి కుమార్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు. **గుడివాడ :** తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి టిడిపి సీనియర్ నాయకుడు వెనిగండ్ల రాము పూలమాలలు వేసి నివాళులర్పించారు. మసిముక్కు గోపాలకృష్ణ, కైలే సుబ్బారావు. అందుగుల ఏసుబాబు, గుత్తా చంటి, రామశాస్త్రులు. లింగం చిట్టిబాబు, నిమ్మగడ్డ సత్యసాయి,రైతు నాయకులు చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, మహిళా నాయకురాలు తులసిరాణి పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా కోట్లాదిమంది ప్రజానీకం హక్కుల కోసం తుది శ్వాస విడిచే వరకూ పోరాడిన వ్యక్తి పూలే అని జ్యోతిబా పూలే విజ్ఞాన కేంద్ర కన్వీనర్ పామర్తి నాగయ్య కొనియాడారు. కెవిపిఎస్ కృష్ణాజిల్లా కమిటీ, జ్యోతిబా పూలే విజ్ఞాన కేంద్ర కమిటీల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిఐటియు పట్టణ నాయకులు సిహెచ్ జయరావు, జిల్లా నాయకులు ఎం.పోలినాయుడు, కెవిపిఎస్ పట్టణ నాయకులు ఆనంద్ బెనర్జీ, అవాజ్ నాయకులు యునస్, పట్టణ సిపిఎం కార్యదర్శి బూరా సుబ్రహ్మణ్యం ప్రజానాట్యమండలి కృష్ణా జిల్లా అధ్యక్షురాలు చిరువోలు విజయలక్ష్మి, బిఎస్ఎన్ఎల్ నాయకులు ప్రకాష్ ,యుటిఎఫ్ మాజీ నాయకులు అర్జున్‌రావు , ఎల్ఐసి రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు సయ్యద్ జానీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు,సిపిఎం, కార్యకర్తలు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** బహుజన సమాజ్ పార్టీ గుడివాడ నియోజకవర్గం ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలంలోని అంబేద్కర్ సెంటర్‌లో నియోజకవర్గ ఇన్చార్జ్ వార పాపారావు, అధ్యక్షులు ముప్పూరి మరియ బాబు, జిల్లా కార్యదర్శి బొసుబాబు, నందివాడ మండల కార్యదర్శి మందపాటి బాబురావు, ట్రెజరర్ టి.మణిమ, వార జై దేవి నివాళులర్పించారు. సంతరోడ్డులోని శ్రీ సాయి నికేతన్‌లో ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ సందేశం ఇచ్చారు. **మచిలీపట్నం రూరల్ :** కృష్ణా యూనివర్సిటీలో పూలే చిత్ర పటానికి వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ కే. రామమోహనరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ జనసేన పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవల చౌదరి, డివిజన్ ఇంచార్జ్ మహమ్మద్ భాషి,ఉచాచంటి,తోటభాస్కర్, ఏరువ శ్రీనివాస్,బడేటి రమణ,మణి బాబు,శాయన శివ, ఉడుముల బుజ్జి, లంకె శ్రీనివాస్, వేముల వెంకటేశ్వరరావు, తోట రాజేష్, పీతల నాగేశ్వరావు కుమారి,రంగమణీ తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** సీనియర్ టీడీపీ నాయకుడు కాగిత కొండ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జంపాన పూర్ణచంద్రరావు నివాళులర్పించారు. పరిమి భాస్కర్, చిరంజీవి, రెడ్డిరమణ, వీరంకి శివాజి, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజీ అండ్ ఎసీఎస్ కళాశాల మైదానంలో జి.వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు, ఆంజనేయులు, కోటేశ్వరరావు, రాంబాబు, నిడుమోలు పూర్ణచంద్రరావు నివాళు లర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విమాదేవి, ప్రభుత్వ వైద్యశాలలో అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావు నివాళులర్పించారు. **అవనిగడ్డ :** స్థానిక వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, మాజీ సర్పంచులు నలుకుర్తి పృధ్వీరాజు, సైకం బాబూరావు, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్, అన్నపరెడ్డి వెంకటస్వామి పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, బండే రాఘవ, మెగావత్ గోపి, ఘంటసాల రాజమోహనరావు, అవనిగడ్డ ప్రకాశం, షేక్ బాబావాలి, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, బర్మా శ్రీనివాసరావు, బచ్చు మురళి, కొండవీటి పాండురంగారావు పాల్గొన్నారు. బీసీ సంఘాలు మాల మహానాడు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై బీసీ సేన ఉమ్మడి కృష్ణాజిల్లాల అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాసరావు, మాల మహానాడు జిల్లా కన్వీనర్ దో వా గోవర్ధన్ నివాళులర్పించారు. లంకె యుగంధర్, రవి, లుక్కా పిచ్చయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు లింగం అనిల్, ఢీకొల్లు నవీన్, మేడ రాజేష్, కట్టుపల్లి నాని, బీసీ సంఘం కోడూరు మండల అధ్యక్షులు కొండవీటి సురేష్, బీసీ సేన నేతలు కొక్కిలిగడ్డ రమేష్ పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఎదుట జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, అందే జగదీష్, రాజులపాటి శివప్రసాద్, పిచ్చయ్య, సముద్రాల అంబేద్కర్ పాల్గొన్నారు. అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ నివాళులర్పించారు. జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో సీతా లంకలో విశ్రాంతి ఉపాధ్యాయులు కె వి వి మోహన్ బాబు నివాళులర్పించారు సముద్రాల అంబేద్కర్, గోరుముచ్చు రవి, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పామర్రులోని ప్రజాసంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముళ్ళపూడి విల్సన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు ఓ.గంగాధర్ ప్రసాద్, కొడమంచిలి వెంకటేశ్వరరావు, ఇంటి రాజు, వేము వెంకటేశ్వరరావు, ఎస్.ఆంజనేయులు, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** స్థానిక పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోగం సురేష్, ఇఒ పిఆర్‌డి ఎం.నాగిరెడ్డి, ఏవో రమణారావు, ఆఫీస్ సిబ్బంది నివాళు లర్పించారు. గురువిందగుంటలోని తీన్ మూర్తి భవనంలో సాలి సుకుమార్, సర్పంచ్ డి.కోటేశ్వరమ్మ, కారె సర్వేశ్వరరావు, గ్రామ ప్రముఖులు డి.రాజ్ కుమార్, ప్రత్తిపాటి కృష్ణారావు, మెడబలిమి గోపాలరావు నివాళు లర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సంఘం డివిజన్ అధ్యక్షులు చాట్ల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో తహసిల్దార్ వరికూటి నాగభూషణం నివాళు లర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఈవో పిఆర్డి ఎం. నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ గోగం సురేష్ నివాళు లర్పించారు. **పమిడిముక్కల :** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పమిడిముక్కల ఎంపిపి కాసాని వేద సుప్రజ నివాళు లర్పించారు. మండలంలోని తాడంకి, పమిడిముక్కల, లంకపల్లి, కృష్ణాపురం పాఠశాలలో నివాళులర్పించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, పంచాయతీరాజ్ ఏఈ షరాబందిరాజు, వైసిపి నాయకులు పాతూరు చంద్రపాల్, పరసా జగన్, సుబాష్‌చంద్రబోస్, బండ్లపల్లి శ్యామ్, పమిడిముక్కల ఎంపీటీసీ సభ్యులు గురిందపల్లి వంశీ, ఆలీ బొల్లా సాంబశివరావు, గొరికిపూడి బుజ్జి , అగినపర్రు కోఆపరేటిబ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో

అవనిగడ్డలో

గుడ్లవల్లేరులో

గుడివాడలో

అవనిగడ్డలో

కృష్ణాయూనివర్శిటీలో

కెవిపిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి-విజయవాడ

దేశంలో మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం విజయవాడ నగరంలో ఘనంగా జరిగాయి. రాజకీయపక్షాలు, ఆయా ప్రజాసంఘాలు, ఇతర సంస్థలు పూలే జయంతి వేడుకలను జరిపాయి. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక బాలోత్సవ్ భవన్ (ఎంబివికె)లో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాపూలే విద్య, సామాజిక హక్కులు అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అందాలన్నారు. ఆనాటి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక మంది నాయకులు పోరాడారన్నారు. నేటికీ నాటి దుర్మార్గమైన కులవ్యవస్థ ఉండి, కులదురహంకార దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూపోరాడాలన్నారు. ఎంబివికె కార్యదర్శి పి మురళికృష్ణ, నాయకులు వై నరసింహారావు, నేతాజి మాట్లాడుతూ...సమాజంలో వేళ్లూనుకున్న అంటరానితనం, అసమానతలు తొలగిపోవాలని, కులరహిత సమాజం ఏర్పడాలని పూలే పోరాడారన్నారు. ముందుగా పూలే చిత్రపటానికి నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి నటరాజు, ప్రజాసంఘాల బాధ్యులు జె జయరామ్, కారుసాల శ్రీనివాసరావు, రాజు, రామరాజు, పవన్, మాదాల వెంకటేశ్వరరావు, క్రాంతి, భవానీ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. రాణిగారితోటలోని సుందరయ్య గ్రంథాలయం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమానుద్దేశించి కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతికుమార్ సమాజానికి పూలే చేసిన సేవలు, త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కె వెంకటేశ్వరరావు, ఆదాం, శౌరి, మోహన్‌రావు, సిఐటియు నాయకులు టి చంద్రశేఖర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. గవర్నర్‌పేట ఠాగూర్ గ్రంథాలయం సెంటర్‌లో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు జరిగాయి. గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులరిఇ్పంచి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయాధికారి కె రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో

అవనిగడ్డలో

పామర్రులో

పమిడిముక్కలో

నేటి నుండి లయోలా కళాశాల జూబ్లీ ఉత్సవాలు

• రెండు కొత్త అకడమిక్ బ్లాక్‌లు ప్రారంభం • హాజరుకానున్న ఆంధ్ర, మిజోరాం గవర్నర్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 12వ తేదీన సాయంత్రం కళాశాల ఆవరణలో జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్ డాక్టర్ పి.కిషోర్ తెలిపారు. మంగళవారం ఉదయం కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 4.30 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈసందర్భంగా రెండు కొత్త అకడమిక్ బ్లాక్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ రిటైర్డ్ ఎస్.అబ్దుల్ నజీర్, మిరోజాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు పాల్గొంటారని తెలిపారు. ఆంధ్రా లయోలా కళాశాల 1953లో విజయవాడ నగరంలో ప్రారంభించారని తెలిపారు. కె.ఫ్రాన్సిస్ దేవయ్య, ఆంధ్ర

విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు సర్ సి.ఆర్. రెడ్డి అప్పటి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారని తెలిపారు. 1954 జులై 22న మొదటి అకడమిక్ షెషన్ ప్రారంభమైందన్నారు. కళాశాలలో ప్రస్తుతం ఐదు ఇంటర్ గ్రూపులు, 31 అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, రెండు పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు. మొత్తం 5680 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 1990లో లలిత, జానపద కళలు, సంస్కృతికి సంబంధించి కళాదర్శిని ప్రారంభించగా, 2008లో ఆంధ్రా లయోలా ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎంపీలు, ఎమ్ఎల్ఎలు, వైద్యులు, ఇంజనీర్లు వివిధ ప్రముఖ స్థానాలలో ఎంతో మంది తమ పూర్వ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఆంధ్రా లయోలా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తుందని తెలిపారు. ఈసమావేశంలో మీడియా కో ఆర్డినేటర్ డాక్టర్ జి. సహాయ భాస్కరన్, ఏ.ఎల్.సి. స్టాఫ్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ ప్రసాద్, హెచ్‌వోడి ఆఫ్ హిస్టరీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రభు, అనిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

దేశాన్ని అమ్మేస్తున్న మోడీని గద్దె దించండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-వన్‌టౌన్: మోడీ ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14 నుండి 30వ తేదీ వరకు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. ముఠా కార్మికుల జనరల్ బాడీ సమావేశం కొత్తపేటలోని ఎంహెచ్ శ్రామిక భవన్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇళ్లకు, వ్యవసాయానికి స్మార్ట్ కరెంటు మీటర్ల పేరుతో ప్రజలపై విపరీత భారాలను మోపడానికి సిద్ధమవుతున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కారుచౌకగా అమ్మేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగాలు కల్పించాలని యువత అడుగుతుంటే బజ్జీలు కాస్కోండి, పకోడీలు అమ్ముకోండి అని బిజెపి నాయకులు చెబుతుంటే దేశ ప్రజల పట్ల వారికున్న దేశభక్తిని తెలియజేస్తున్నదని చెప్పారు. కార్మికులకు ఉన్న చట్టాలను రద్దు చేసి కార్మిక కోడ్ల పేరుతో పని భారాన్ని పెంచి, ఇచ్చే జీతాలను తగ్గించి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాములు, బ్రహ్మయ్య, ఇ.వి.నారాయణ, చౌదరి, సూరిబాబు, నరసింహులు, దాసు, అప్పన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల భవనాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: స్వాతంత్ర్య సమరయోధుల భవనంతో పాటు గాంధీ విజ్ఞాన మందిరాన్ని అభివృద్ధి పరచాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావును సమరయోధుల సంఘం వారి సర్వోదయ ట్రస్ట్ సభ్యులు కోరారు. నూలు దండ, పుష్పగుచ్ఛం, శాలువాతో కలెక్టర్‌ను సర్వోదయ ట్రస్ట్ సభ్యులు మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, త్యాగాలు చేసిన వారి స్ఫూర్తికి చిహ్నంగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుల సంఘం భవన్‌తో పాటు గాంధీ విజ్ఞాన మందిరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరచాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సమరయోధుల భవన్ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై సానుకూలంగా స్పందించారు. సర్వోదయ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు జివి మోహన్‌ప్రసాద్, కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు మట్టా జయకర్, కొత్త విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గణపతిరావు రోడ్డు పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: వన్‌టౌన్ కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్ నుంచి పంజా సెంటర్ వరకు గణపతిరావు రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 51, 53 డివిజన్ కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహదేవ్ అప్పాజీ ఆధ్వర్యంలో మంగళవారం గణపతిరావు రోడ్డును సీసీ రోడ్‌గా నిర్మించేందుకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ గతంలో బీటి రోడ్ ఉండటం వల్ల రోడ్ తరచుగా పాడవటం, వర్షాకాలంలో రోడ్ మీద వర్షపు నీరు నిలిచిపోవటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. సీసీ రోడ్లు వేయించడం వల్ల రాబోయే 25 సంవత్సరాలు వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు ఉండేలా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.

పిఎఫ్ సొమ్ము సక్రమంగా ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ: మునిసిపల్ ఆప్కాస్ కార్మికుల పిఎఫ్ సొమ్ముకు సంబంధించి చోటు చేసుకుంటున్న అక్రమాలు, ఇబ్బందులను తొలగించి, లోను సదుపాయం కల్పించాలని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కృష్ణలంక పిఎఫ్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ మాట్లాడుతూ మునిసిపల్ ఆప్కాస్ కార్మికుల పిఎఫ్ సమస్యలు వర్ణాతీతంగా ఉన్నాయన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సుమారు నాలుగు వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ప్రతి నెలా కార్మికుల వేతనంలో కట్ చేస్తున్న పీఎఫ్ డబ్బులుకు సంబంధించి కార్మికులు లోన్ పెట్టుకుంటే రకరకాల సమస్యలతో కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోందని విమర్శించారు. కార్మికులు చేసిన పనికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడానికి రకరకాల ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. పీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పీఎఫ్ అధికారి విజయ్‌కుమార్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ తమ పరంగా కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటానని హామీనిచ్చారు. పైస్థాయిలోని పిఎఫ్ ఆఫీసులో కొంత జాప్యం జరుగుతుంటుందని, అక్కడి అధికారులతో కూడా యూనియన్ నాయకులు మాట్లాడితే కొంత సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, నగర సహాయ కార్యదర్శి సీలం దాస్, చెక్క వెంకటేశ్వర్లు, పోలవరపు వెంకటరమణ, ఏడుకొండలు కార్మికులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహం ఏర్పాటు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: సివిఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి శక్తి పీఠం ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న 72 అడుగులు ఎత్తు మహా చండీ మట్టి విగ్రహం నిర్మాణ పనులను రాష్ట్ర ఫైబర్‌నెట్ చైర్మన్ పూనూరి గౌతమ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. చెన్నై నుండి ప్రత్యేకంగా సుమారు వంద మంది నిపుణులు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. తొలుత గౌతమ్‌రెడ్డి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆయనకు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్, సునీత, మాదల శ్రీనివాస్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు చంద్రకళ, బత్తిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిమ్రా ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: నిమ్రా ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఎపిసోర్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ మెడికల్ కోడింగ్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో నిమ్రా ఫార్మసీ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న ఫార్మసీ మరియు ఫార్మాడి విద్యార్థిని విద్యార్థులు 67 మంది పాల్గొన్నారు. ఇందులో 10 మందిని ఎపిసోర్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ తమ సంస్థలో మెడికల్ కోడెట్‌గా సెలెక్ట్ చేసింది. ఎంపికైన వారికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసోర్స్

ఇండియా ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ వై ఆనంద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ త మ్మినేని నారాయణమూర్తి అభినందించారు.

జనసేన నేతల పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 53వ డివిజన్‌లో ఆ డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ఓ వికలాంగుడు గతంలో ట్యాక్స్‌పే చేసినందువల్ల పెన్షన్ తొలగించారని, ఆయన స్థానిక కార్పొరేటర్ అప్పాజీ, ఎమ్మెల్యేను పలుమార్లు కలిసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి సభలు పెడితే ప్రజలందరూ గోడలు దూకి పారిపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రేకపల్లి శ్రీనివాసరావు, మోహన్‌రావు, అడ్డగిరి పుల్లారావు, బొట్టు రవికుమార్ పాల్గొన్నారు.

డిస్నీల్యాండ్ స్థలాన్ని పబ్లిక్ గ్రౌండ్‌గా మార్చాలి

మాట్లాడుతున్న ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంలో స్వరాజ్యమైదానంకు ప్రత్యామ్నాయంగా డిస్నీలాండ్ స్థలాన్ని పబ్లిక్ గ్రౌండ్‌గా మార్చాలని ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు మాట్లాడుతూ విజయవాడ నగరంలో లక్షలాది మంది ప్రజలు నివసిస్తున్నప్పటికీ సభలు, సమావేశాలకు ఒక ప్రత్యేకమైన ప్రదేశం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం పిడబ్ల్యుడి గ్రౌండ్‌లో అంబేద్కర్ స్మృతి వనం, ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తున్నందున, నగరపాలక సంస్థ, అధికార వైసిపి ప్రజలకు ఉపయోగపడే రీతిలో ప్రత్యామ్నాయం స్థలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వాంబేకాలనీలోని డిస్నీల్యాండ్ స్థలం నిరుపయోగంగా ఉందని, దీనిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీసుకురావాలని కోరారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక ఎగ్జిబిషన్లు, వ్యవసాయ ఎగ్జిబిషన్లు, హస్తకళలను ప్రోత్సహించే విధంగా హస్తకళల ఎగ్జిబిషన్లు, బుక్ ఎగ్జిబిషన్లు, సర్కస్‌ల లాంటి వినోద కార్యక్రమాలు, రూపవాణి లాంటి భారీ నాటక ప్రదర్శనలు, భారీ సాంస్కృతిక కార్యక్రమాలు, భిన్నమతాలవారి సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భారీ బహిరంగ సభలు లాంటి ప్రజాతంత్ర కార్యక్రమాలు జరిగితేనే నగరం చైతన్యవంతంగా ఉంటుందన్నారు. దీనిపై నగర కమిషనర్ స్పందిస్తూ ఈ అంశంపై పరిశీలిస్తామని హామీనిచ్చారన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వి సాంబిరెడ్డి, వేదాంతం శ్రీనివాసరావు, వివిఎస్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న రోజా

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను మంగళవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.